202-186561

(I)

Total No. of Questions – 16

Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

**Part - II**

**TELUGU - Paper - II**

**(Second Language)**

**Time : 3 Hours** **Max. Marks : 100**

---

గమనిక : ప్రశ్న పత్రము ప్రకారము సమాధానాలు వరుస క్రమంలో రాయాలి.

**I.** క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం, తాత్పర్యాలను రాయండి. **1×8=8**

1. విమలయశోనిధీ! పురుషవృత్త మెఱుంగుచునుండుఁజూవె వే
దములును బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడును జంద్రసూర్యులు సహంబును రాత్రియు నన్మహాపదా
ర్థములివి యుండఁగా నరుఁడు దక్కొననేర్చునె తన్ను ముచ్చిలన్

2. రాముని డాఁగురించి, నిను రావణుఁడెత్తుక వచ్చువేళ, నీ
హేమ విభూష ణావళుల నేర్పడ ఋశ్య మహాద్రి వైచినన్
మే మవి తీసి దాఁచితిమి, మీ పతి యచ్చటి కేఁగుదేరఁగాఁ
దామరసాప్త నందనుఁడు తా నవి సూపినఁజూచి మెచ్చుచున్

**II.** క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1×6=6**

1. రాజును కన్యక ప్రతిఘటించిన విధానాన్ని వివరించండి.
2. 'శాంతి కాంక్ష' పాఠ్యభాగం సారాంశాన్ని వివరించండి.

**III.** క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1×6=6**

1. రావూరి భరద్వాజ బాల్యాన్ని గురించి తెల్పండి.
2. అర్థ సంకోచ, వ్యాకోచాల గురించి తెల్పండి.

IV. క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం రాయండి. 2×5=10

1. 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు పాత్ర స్వభావాన్ని తెలియచేయండి.
2. 'గవేషణ' నాటిక సారాంశాన్ని తెల్పండి.
3. 'ఆశ ఖరీదు అణా' లో తాత పాత్ర స్వభావం వివరించండి.
4. 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు కళ్ళను సత్యం తెరపించిన విధానం వివరించండి.

V. క్రింది ప్రశ్నలలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

1. మానవత్వమే మంటగలిసెనా!
2. ఒక సూనృత వాక్యము మేలు సూడఁగన్
3. పోరు మంచిదిగాదు భూమినెక్కడను
4. అమ్మతనం ముందు అమ్మకం తనం ఓడిపోతుంది.

VI. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2×3=6

1. సత్యవాక్యం వేటికంటే గొప్పది?
2. కలేకూరి ప్రసాద్ స్త్రీలలో ఆశించిన చైతన్యం ఏమిటి?
3. కన్యక ప్రజల కిచ్చిన సందేశమేమిటి?
4. మొల్లను గురించి రాయండి.

VII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2×3=6

1. లోభివాని స్వభావాన్ని తెల్పండి.
2. వేములవాడ భీమకవి గురించి తెల్పండి.
3. గెలుపెద్దుల మాన్యమును గురించి రాయండి.
4. చిలకమర్తి తెలిపిన ఆనాటి పన్నులను పేర్కొనండి.

VIII. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. 6×1=6

1. హనుమంతుని తల్లి పేరేమిటి?
2. బియ్యంలో రాళ్ళులా కనిపించినవేవి?
3. శకుంతలను పెంచిన తండ్రి ఎవరు?
4. గురజాడ రచించిన ప్రసిద్ధ నాటకం పేరేమిటి?
5. శ్రీనాథునికి కనకాభిషేకం చేసిందెవరు?
6. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా ... పాట రచయిత ఎవరు?

**IX.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **6×1=6**

1. పాకుడురాళ్ళు నవలా రచయిత ఎవరు?
2. వేమన పద్యాలలోని ఛందస్సు ఏది?
3. నేటికాలమున నారదుడు అంటే అర్థమేమిటి?
4. 'చాటువు' అంటే ఏమిటి?
5. హంసవింశతి గ్రంథాన్ని ఎవరు రాశారు?
6. 'మాకొద్దీ తెల్లదొరతనం' గీతం ఎవరు రాశారు?

**X.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **5×1=5**

1. దేవదత్తుడు వంట చేశాడు – దీనిలో క్రియ ఏది?
2. నైలు నది ప్రపంచంలో పొడవైన నది – దీనిలోని నామవాచకాన్ని గుర్తించండి.
3. గులాబి అందమైన పువ్వు – దీనిలో విశేషణమేది?
4. ఆహా! తెలుగు భాష ఎంత బాగుందో! – దీనిలో అవ్యయమేది?
5. మీరు మంచి విద్యార్థులు – దీనిలో సర్వనామమేది?

**XI.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **5×1=5**

1. సామాన్య వాక్యం అంటే ఏమిటి?
2. క్రియా రహిత వాక్యానికి ఉదాహరణ రాయండి.
3. వాక్యం అంటే ఏమిటి?
4. 'వాడు మంటల్ని నిప్పుచేత ఆర్పుతున్నాడు' – దీనిలో దోషమేది?
5. ఆసత్తి అంటే ఏమిటి?

**XII.** క్రింది వానిలో ఒకదానికి లక్షణం తెలిపి, ఉదాహరణతో సమన్వయం చేయండి. **1×6=6**

1. ఉత్పలమాల 2. తేటగీతి 3. ద్విపద

**XIII.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **6×1=6**

1. 'చంపకమాల' లోని గణాలు ఏవి?
2. ప్రాస అంటే ఏమిటి?
3. ఇంద్ర గణాలేవి?

4. మత్తేభంలోని గణాలు ఏవి?

5. కంద పద్యంలో బేసి స్థానంలో ఏ గణం ఉండకూడదు?

6. ఛందస్సు అంటే ఏమిటి?

**XIV.** క్రింది వానిలో ఒకదానికి లక్షణం తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. **1×6=6**

1. అర్థాంతరన్యాసం   2. రూపకం   3. ఛేకానుప్రాస

**XV.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **6×1=6**

1. ఊహ ప్రధానంగా ఉండే అలంకారమేది?

2. అలంకారాల ప్రయోజనమేమిటి?

3. అంత్యానుప్రాసకు ఒక ఉదాహరణ రాయండి.

4. వలె, పోలె, అట్లు, లాగ – ఈ పదాలను ఏమంటారు?

5. అమ్మ చూపించే ప్రేమ ప్రేమ – ఇందులోని అలంకారమేది?

6. చుక్కలు తలపూవులుగా... పద్యంలో ఉన్న అలంకారమేది?

**XVI.** క్రింది గద్యాన్ని $\frac{1}{3}$ వ వంతు సంక్షిప్తీకరించండి. **1×6=6**

ఆదిమ కాలం నుంచి తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూ, కొండకోనల్లో, అడవుల్లో నివసిస్తూ ఆదిమ సంస్కృతిని పాటించేవారు గిరిజనులు. గోండులు, కోయలు, సవరలు, జాతాపులు, చెంచులు, తొదలు, భగతలు మొదలైన వారు మన దేశంలో నివసిస్తున్న కొన్ని గిరిజన సమూహాలు. గిరులపై జీవిస్తున్నందు వల్ల వీరిని గిరిజనులు అని పిలుస్తారు. వీరిని హిందీలో 'ఆదివాసి' లేదా 'జన్ జాతి' అనీ, ఆంగ్లంలో 'ట్రైబ్' అని పిలుస్తారు. సాధారణంగా వీరు నాగరికులకు దూరంగా నివసిస్తుంటారు. లిపిలేని భాషను మాట్లాడుతారు. వీరు పోడు వ్యవసాయం చేస్తూ, అటవీ ఉత్పత్తుల్ని సేకరించి జీవనాన్ని సాగిస్తారు. ఆదివాసీల జీవితంలో మరొక ప్రధానవృత్తి వేట. గిరిజనుల జీవన విధానంలో నమ్మకాలు, జంతుబలులు ప్రధానపాత్ర వహిస్తాయి. ఆటలు, పాటలు, సామూహిక నృత్యాలు వీరి జీవితంలో ఒక భాగం.

---